ప్రధానమంత్రి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్స్కీతో ఫోన్‌లో మాట్లాడారు (09 నవంబర్, 2026)

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ఉక్రెయిన్ అధ్యక్షుడు గౌరవనీయులైన శ్రీ వోలోడిమిర్ జెలెన్స్కీతో టెలిఫోన్‌లో సంభాషించారు.

2. కొనసాగుతున్న సంఘర్షణకు సంబంధించిన ఇటీవలి పరిణామాలపై అధ్యక్షుడు జెలెన్స్కీ తన దృక్పథాన్ని పంచుకున్నారు.

3. భారత్ అనుసరిస్తున్న మానవ కేంద్రిత వైఖరిని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. అలాగే, చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారా మాత్రమే ఈ సంఘర్షణకు పరిష్కారం కనుగొనాలన్న భారత్ స్థిరమైన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. సంఘర్షణను శాంతియుతంగా పరిష్కరించడానికి ఉద్దేశించిన అన్ని ప్రయత్నాలకు దోహదపడటానికి భారతదేశం సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు.

4. ఇరు దేశాల ప్రజల పరస్పర ప్రయోజనం కోసం వివిధ రంగాలలో భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే చర్యలపై కూడా ఇద్దరు నాయకులు చర్చించారు.

న్యూఢిల్లీ

09 నవంబర్, 2026